# వ్యాస కౌముది



**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

## 145
## మహాత్మా గాంధి-52.



***తన జీవితంలో గాంధీజీ అనేక ప్రేరణాత్మక, స్ఫూర్తిదాయక సూక్తులను ప్రజలకు అందించారు. వాటిల్లో కొన్ని ఈ వ్యాసంలో ఉదహరించుచున్నాను.***

గాంధీజీ సూక్తులు

1. ఎక్కడ ప్రేమ ఉంటే అక్కడ జీవితం ఉంటుంది.
2. సత్యం అనే గనిలో ఎంత లోతుగా అన్వేషణ చేస్తే, అంత గొప్పగా ఉంటుంది అక్కడ పాతిపెట్టబడిన రత్నాల ఆవిష్కరణ (కనుగొనుట).
3. వెయ్యి తలలు వంచి ప్రార్థన చేయడం కంటే ఒకే చర్య ద్వారా ఒక్క హృదయానికి అయినా ఆనందం కలిగించటం ఉత్తమం.
4. మీరు తప్పు దిశలో వెళుతున్నట్లయితే వేగం అప్రస్తుతం.
5. సహనం కోల్పోవడం అంటే యుద్ధంలో ఓడిపోవటమే.
6. నేను హింసను ఎందుకు వ్యతిరేకిస్తున్నాను అంటే అది మంచిగా కనిపించినప్పుడు మంచి తాత్కాలికమైనది మాత్రమే; కాని అది చేసే చెడు మాత్రం శాశ్వతం.
7. స్పష్టమైన మనస్సాక్షి ఎప్పుడూ భయపడదు అర్ధరాత్రి తలుపు తట్టటానికి.

8. నిజం ఎప్పుడూ న్యాయమైన కారణాన్ని నష్టపరచదు.
9. మనుష్యజాతి యొక్క గొప్పతనం మానవుడులో కాదు, మానవత్వంలో ఉంది.
10. నిశ్శబ్దం కంటే మెరుగుగా ఉండాలంటేనే మాట్లాడండి.

11. మానవత్వంపై విశ్వాసం కోల్పోకూడదు. మానవత్వం సముద్రం లాంటిది; సముద్రంలోని కొన్ని చుక్కలు మురికిగా ఉన్నా, సముద్రం అంతా మురికిగా మారదు.
12. కంటితో మరొక కన్ను పోటీ మొత్తం ప్రపంచాన్ని అంధుడిని చేస్తుంది.
13. తాను నమ్మినదానిని పాటించకపోతే అది కపటత్వం అవుతుంది.
14. మీరు ప్రపంచాన్ని మార్చాలనుకుంటే, అది మీతోనే ప్రారంభించండి.
15. నిన్ను నీవు కనుగొనడానికి మార్గం ఇతరుల సేవలో నిన్ను నీవు మరిచిపోవటమే.
16. తృప్తి అనేది కృషిలో ఉంటుంది, సాధనలో కాదు. పూర్తి ప్రయత్నమే పూర్తి విజయం.
17. మీరు చేసేది అల్పమైనా, దానిని మీరు చేయటం  చాలా ముఖ్యం.
18. మీరు అనుకునేదీ, చెప్పేది, చేసేది సామరస్యంగా ఉంటేనే ఆనందం.
19. నేను నిరాశకు గురైనప్పుడు, సత్యం, ప్రేమ ఎల్లప్పుడూ గెలుస్తుందని గుర్తుంచుకుంటాను.
20. నిరంకుశులు, హంతకులు కొంతకాలం అజేయులు అనిపించవచ్చు. కాని చివరికి వారు ఓడిపోతారు. దాని గురించి ఆలోచించండి – ఎల్లప్పుడూ.

21. బాహుబలం కంటే ప్రేమలో ఉన్న శక్తి (బలం) తెలిసిన రోజు ప్రపంచం శాంతి యొక్క విలువ తెలుసుకుంటుంది.
22. ప్రపంచంలో మార్పు చూడాలనుకుంటే ఆ మార్పు మీతోనే ప్రారంభించండి.
23. మీ ఆలోచనలు, చర్యల మీద పూర్తి పట్టు సాధించకపోతే మీ పాండిత్యం, నైపుణ్యం మొత్తం వ్యర్థం అవుతుంది.
24. మనస్సాక్షికి సంబంధించిన విషయాలలో, ఆధికృత/ఆధిపత్యానికి స్థానం లేదు; మనస్సాక్షియే గొప్పది.
25. నేను గొప్ప వ్యక్తిని కాకపోవచ్చు; కాని సత్యం నాలో నుంచి వచ్చినప్పుడు నేను అజేయంగా ఉంటాను.
26. సత్యం మాత్రమే కలకాలం నిలుస్తుంది; మిగిలినవన్నీ కాల ప్రవాహంలో కొట్టుకుపోతాయి.

27. నిజంగా నిద్రపోయేవాడిని మేల్కొలపవచ్చు; కాని నిద్ర నటిస్తున్నట్లయితే మీరు చేసే ఏ ప్రయత్న మూ అతనిపై ఎలాంటి ప్రభావం చూపదు.
28. చీకటి మధ్యలో వెలుగు కొనసాగటం నేను చూడగలను. అందుకే దేవుడే జీవం, సత్యం, వెలుగు అని నేను నమ్ముతాను. ఆయన ప్రేమకు ప్రతిస్వరూపం.
29. మీ నమ్మకాలు మీ ఆలోచనలు అవుతాయి; మీ ఆలోచనలు మీ మాటలు అవుతాయి; మీ మాట లు మీ చర్యలు అవుతాయి; మీ చర్యలు మీ అలవాట్లు అవుతాయి; మీ అలవాట్లు మీ విలువలు అవుతాయి; మీ విలువలు మీ విధి అవుతాయి.
30. ఎంత గొప్పగా జీవించావో నీ చేతలు చెప్పాలి.... ఎంత గొప్పగా మరణించావో ఇతరులు చెప్పాలి.

31. అంతరాత్మ 'ఇది తప్పు' అని చెప్పినా, ఇతరుల మెప్పు కోసమో, తాత్కాలిక ప్రయోజనం కోసమో ఒకరికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవటం అనైతికం.
32. చెడును నిర్మూలించేందుకు ఆయుధాలు పడితే జరిగేది రెండు దుష్టశక్తుల మధ్య యుద్ధమే.
33. సముద్రంలో చారెడు నీళ్లు కలుషితమైతే... సముద్రం అంతా కలుషితమైనట్లు కాదు. ఎక్కడో ఒక చేదు అనుభవం ఎదురైనంత మాత్రాన మానవత్వం మంటగలిసినట్టు కాదు.
34. విద్యను దాచుకోవటం కన్నా అందరికి పంచితే మరింత పెరుగుతుంది.
35. తృప్తి అనేది ప్రయత్నంలో తప్ప విజయం ద్వారా లభించదు. పూర్తి ప్రయత్నమే సంపూర్ణ విజ యం.
36. రేపే మరణిస్తానన్న ఆలోచనతో జీవించు... శాశ్వతంగా ఉంటానన్న భావనతో విజ్ఞానాన్ని సంపా దించు.
37. సత్యము, అహింస, నా మతం. నిజాన్ని దైవంగా భావిస్తా అహింస రూపంలో దేవుడ్ని దర్శిస్తా.
38. ఎవరైనా మనకిచ్చేది తాత్కాలికమైనది...కృషితో సంపాదించుకునేది శాశ్వతం.
39. విశ్వాసం అనేది కొద్దిపాటి గాలికి కొట్టుకుపోయేది కాదు...అది అచంచలమైనది. హిమాలయాలం త స్థిరమైనది.
40. బలహీనులు ఎప్పటికి క్షమించలేరు... క్షమించటానికి ఎంతో ధైర్యం కావాలి.

41. మంచి పుస్తకాలు మన చెంత ఉంటే మంచి మిత్రుడు లేని లోటు తీరినట్లే.
42. ఈ ప్రపంచంలో నువ్వు చూడాలనుకొంటున్న మార్పు మొదట నీతోనే మొదలవ్వాలి.

43. మేధావులు మాట్లాడుతారు.... అదే మూర్ఖులైతే వాదిస్తారు.
44. నన్ను స్తుతించే వారికంటే కఠినంగా విమర్శించే వారి వల్లనే అధికంగా లబ్ది పొందుతా.
45. మానవుల ఆవేశాలు వేగంగా పరుగెత్తుతాయి.....వీటిని అదుపులో పెట్టుకోటానికి కొండంత సహనం కావాలి.
46. శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీకు బానిస అవుతుంది.
47. అహింస ఎదుట హింసవలె, సత్యం ఎదుట అసత్యం శాంతించాలి.
48. మనం మన కోసం చేసేది మనతోనే అంతరించి పోతుంది..... ఇతరుల కోసం చేసేది శాశ్వతంగా నిలిచిపోతుంది.
49. పుస్తకం గొప్పతనం అందులోని విషయాలపై ఆధారపడదు. అది మనకు అందించే వినూత్న ఆలోచన మీద ఆధారపడి ఉంటుంది.
50. ఎవరికైనా సహాయం చేస్తే మరచిపో... ఇతరుల సాయం పొందితే మాత్రం గుర్తుంచుకో.

51. డబ్బు ఉన్నప్పుడు ఎడాపెడా ఖర్చుచేయటం, లేనపుడు ఇతరుల దగ్గర చేయి చాచటం వల్ల మన వ్యక్తిత్వం దెబ్బ తింటుంది.
52. బలహీనులు ఎప్పటికి క్షమించలేరు. క్షమాపణ అనేది బలవంతుల సుగుణం.
53. నమ్రత లేని సేవ స్వార్థం అహంభావంతో కూడుకున్నది.
54. ఇప్పుడు చేసేదానిపై మీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.
55. గుంపులో నిలబడటం తేలికే గానీ ఒంటరిగా నిలబడటానికి ధైర్యం కావాలి.
56. సంవత్సరంలో మనం ఏమీ చేయలేని రోజులు రెండు ఉన్నాయి: అవి నిన్న మరియు రేపు.
57. మనం ముఖ్యమైన వ్యక్తులను కోల్పోయే వరకు వారు ఎంత ముఖ్యమైన వారో తెలియదు.
58. జీవితంలో ఎల్లప్పుడూ నిజాయితీగా, సున్నితంగా (సౌమ్యంగా) మరియు నిర్భయంగా ఉండండి.
59. ప్రేమ సూత్రాన్ని పిల్లల ద్వారా బాగా అర్థం చేసుకోవచ్చు, మరియు నేర్చుకోవచ్చు.
60. ఒకరు ఆత్మగౌరవాన్ని కోల్పోవడం కంటే ఎక్కువ నష్టాన్ని నేను ఊహించలేను.

61. సత్యం పట్ల తన స్వంత దృక్పథం ప్రకారం ప్రవర్తించమని ఇతరులను బలవంతం చేసే హక్కు ఎవరికీ లేదు.
62. మీకు ఇంటిలో వడికిన ముక్కతో తయారైన వస్త్రం మాత్రమే మిగిలి ఉంటే, దానిని గౌరవంగా

ధరించండి

63. దేవునికి మతం లేదు
64. బలహీనులు ఎప్పటికీ క్షమించలేరు; క్షమాపణ అనేది బలవంతుల లక్షణం
65. మీరు భయాన్ని తిరస్కరిస్తే మిమ్మల్ని భయపెట్టడానికి ఏమీ ఉండదు
66. భయం దాని ఉపయోగం ఉంది; కాని పిరికితనానికి ఏమీ లేదు.
67. నైతికత అనేది యుద్ధంలో నిషిద్ధ వస్తువు
68. బలం శారీరక సామర్థ్యం నుండి రాదు. అది లొంగని సంకల్పం నుండి వస్తుంది.
69. మీరు బాధ లేకుండా నిజమైన జీవితాన్ని గడపలేరు.
70. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించగల మన సామర్థ్యం మన నాగరికతకు అద్దం పడుతుంది.
71. ఒక వ్యక్తి యొక్క ఉద్దేశ్యాలపై అనుమానం వచ్చిన క్షణం, అతను చేసే ప్రతి పని కళంకితమయిన ట్లుంటుంది.
72. దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాలమేడలు, రంగుల గోడలు కాదు. పౌరుల నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.
73. ఒక ఔన్స్ అభ్యాసం టన్నుల కొద్దీ బోధనకంటే విలువైనది.
74. నా అనుమతి లేకుండా ఎవరూ నన్ను బాధించలేరు.
75. మంచి ఇంటితో సమానమైన పాఠశాల లేదు, మరియు సద్గురువులకు సమానమైన ఉపాధ్యా యుడు లేడు.
76. ఒక దేశం యొక్క గొప్పతనాన్ని, మరియు దాని నైతిక పురోగతిని అది జంతువులతో వ్యవహరించే విధానం బట్టి అంచనా వేయవచ్చు.
77. ***మొదట వారు మిమ్మల్ని విస్మరిస్తారు, తర్వాత వారు మిమ్మల్ని చూసి నవ్వుతారు, ఆపై వారు మీతో పోరాడుతారు, తర్వాత మీరు గెలుస్తారు.***
78. *ఇతరుల అనుభవం నుండి నేర్చుకునే సామర్థ్యాన్ని కలిగి ఉండటంలో దాదాపు ప్రత్యేకత కలిగిన మానవులు, అలా చేయడానికి వారి స్పష్టమైన విచక్షణకు కూడా విశేషమే.*
79. భూమి ప్రతి మనిషి అవసరాలను తీర్చటానికి తగినంత అందిస్తుంది; కాని ప్రతి మనిషి యొక్క దురాశను కాదు.
80. శ్రమ, క్రియ లేకుండా ఎవరూ తన లక్ష్యాన్ని చేరుకోలేరు.

81. ఒక కొవ్వొత్తి మంట నుండి వెయ్యి కొవ్వొత్తులను వెలిగించవచ్చు; కాని కొవ్వొత్తి జీవితం తగ్గించబడదు. మిమ్ములను మీరు తగ్గించుకోకుండా ఆనందం మీలో ఏ మాత్రం తగ్గకుండా వ్యాప్తి చెందుతుంది.
82. సత్యం ఒకటే; కాని దారులు అనేకం.
83. ప్రవర్తన అనేది మన చిత్రాన్ని ప్రదర్శించే అద్దం.
84. మీరు రేపు మరణిస్తున్నారనుకుని జీవించండి. మీరు ఎప్పటికీ జీవిసున్నారనుకుని నేర్చుకోండి.
85. ఈ ప్రపంచం మనిషి అవసరాలను తీర్చగలదు కానీ, కోర్కెలను ఎప్పటికీ తీర్చలేదు.
86. పిల్లలు దేవుళ్లతో సమానం. వారితో అబద్ధాలు ఆడించకూడదు. వారికి చెడు పనులు చెప్పకూడదు.
87. అహింస సర్వ ప్రాణులకు మాతృమూర్తి.
88. నిరక్షరాశ్యులైన తల్లి తన పిల్లల్ని హృదయంలో ప్రేమిస్తుంది.
89. ఇతరులు చేసిన ఏనుగంత తప్పును ఆవగింజంత చిన్నదిగా చూడు. నీవు చేసిన చిన్న తప్పును కూడా కొండంత తప్పుగా భావించు.
90. మహాత్మా గాంధీ చెప్పిన ఏడు భయంకర పాపాలు:
a. పని చేయకుండా లభించే ఆస్తులు. b. అంతరాత్మ ఒప్పుకోని విలాసాలు; c. వ్యక్తిత్వాన్ని ఇవ్వని జ్ఞానము; d. నైతికవిలువలు లోపించిన వ్యాపారము; e. మానవత్వానికి ప్రాముఖ్యతనివ్వని విజ్ఞానము; f. త్యాగం లేని మతము; g. సిద్ధాంతాలకు లోబడి ఉండలేని రాజకీయాలు.

91. కష్టాలను తప్పించుకునే వారి కంటే, వాటిని అధిగమించే వారే విజయం సాధించగలరు.
92. ఆత్మానుభవం ఉన్న వారి వద్ద వాచాలత ఉండదు.
93. అందం నడవడికలో ఉంటుంది. కాని ఆడంబరంలో కాదు.
94. కళ్ళు పోయినవాడు అంధుడు కాదు. తప్పులను కప్పిపుచ్చుకునే వాడే అంధుడు.
95. ఎక్కడ ఉత్తమమైన క్రమశిక్షణ ఉంటుందో అక్కడ స్వతంత్రం పరిఢవిల్లుతుంది.
96. జ్ఞాపకం అనుమానాస్పదం. లిఖించిన అక్షరాలే కలకాలం నిలుస్తాయి.
97. నిజమైన అందం మనోమాలిన్య శుభ్రతలో ఉంది.
98. నిన్ను స్తుతించే వారి కంటే, నిన్ను కఠినంగా విమర్శించే వారి వల్లనే నువ్వు అధికంగా మంచి పొందగలవు.
99. మేధావులు మాట్లాడతారు, మూర్ఖులు వాదిస్తారు.

100. నాలో ఏ విధమైన మత తత్వవాదీ లేదు. ఎందుకంటే నా సనాతన హిందూ ధర్మం అందరినీ కలుపు కు పోతుంది.

101.డబ్బు ఉన్నప్పుడు ఎడా పెడా ఖర్చుచేయటం, లేనప్పుడు ఇతరుల దగ్గర చేతులు చాచటం వల్ల మన వ్యక్తిత్వం దెబ్బ తింటుంది.

102.చెడు చూడకు, చెడు వినకు, చెడు మాట్లాడకు.

**--------సమాప్తం------**




COMMENTS